మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :108 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 14-09-2024 పేజీలు :4 వెల : 2రూ


## త్వరలో ట్రాన్స్‌జెండర్లకు కొత్త బాధ్యతలు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలను సులభతరం చేయడానికి ముఖ్యమంత్రి ముందుకొచ్చిన వినూత్న ఆలోచన ఇప్పుడు హాట్ టాపిక్ గా ఇంట్రెస్టింగ్ గా మారింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీని వాలంటీర్లుగా వినియోగించేందుకు పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ఆలోచన ద్వారా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వారికి సమాజంలో గౌరవం తీసుకురావడమే కాకుండా, నగర ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంలో కూడా ఒక కొత్త మార్గం చూపించినట్లు అవుతుందని భావిస్తున్నారు సీఎం రేవంత్. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కూడా అధికారులను సీఎం సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, శుభ్రత, ఇతర కీలక పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా, టెండర్ల ద్వారా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ల పనితీరుపై ఆయన నిశితంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లను ఏమాత్రం ఉపేక్షించరాదని సీఎం ఆదేశించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్ల అభివృద్ధి, ఫుట్ పాత్ నిర్మాణాలు, ఇతర పనులను గడువులోపు పూర్తిచేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లపై ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అలాగే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లపై పూర్తి స్థాయి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు నివేదికలు సమర్పించిన అధికారులపై చర్యలు తప్పవని సీఎం రేవంత్ హెచ్చరించారు. నగరంలో అనేక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చర్యలు జరుగుతుండగా, అవి సమయానికి పూర్తవ్వడం కోసం తగిన క్రమశిక్షణతో పని చేయాలని సీఎం ప్రత్యేకంగా ఆదేశించారు. ఇక ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి ట్రాఫిక్ స్ట్రీమ్‌లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీని వాలంటీర్లుగా వినియోగించేందుకు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో వాలంటీర్లుగా పనిచేసే ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హోమ్ గార్డ్స్ తరహా ఉద్యోగాలను పరిగణలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఆసక్తి ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి, తగిన విధానాలు రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సూచించిన ఈ కొత్త ఆలోచన ఒకవైపు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి సమాన అవకాశాలు కల్పిస్తుండగా, మరోవైపు నగర ట్రాఫిక్ సమస్యలపై ఒక పరిష్కార మార్గాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

## హైడ్రా చట్టబద్ధతను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్




నమస్తే హైదరాబాద్ : ¯హైదరాబాద్ : చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)పై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తీసుకొచ్చిన జీవో 99 చట్టబద్ధతను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలైంది. జీహెచ్ఎంసీ యాక్ట్ కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని అడిగారు. హైడ్రా చట్టబద్ధతను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడంపై ఆగ్రహం వెలిబుచ్చారు. వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూల్చేశారని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసినట్లు కోర్టుకు పిటిషనర్ తెలిపారు. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## లా అండ్ ఆర్డర్ పట్ల సీఎం రేవంత్ సీరియస్



నమస్తే హైదరాబాద్ హైదరాబాద్, సెప్టెంబర్ 13: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన మాటల యుద్ధం ఏ రేంజ్‌లో ఉత్కంఠ రేపిందో అందరికీ తెలిసిందే. గాంధీ ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ పిలుపునివ్వడం మరింత కలకలం రేపుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలు, ప్రస్తుత పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పట్ల ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. ఈరోజు మధ్యాహ్నం పోలీస్ యంత్రాంగంపై సీఎం పూర్తి రివ్యూ చేయనున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. తెలంగాణ, హైదారాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే విధంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తప్పనవి సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై మంత్రి కీలక ప్రకటన



నమస్తే హైదరాబాద్ వర్షాకాలం రావటంతో.. రైతులంతా ప్రభుత్వంవైపు ఆశగా చూస్తున్నారు. ఎప్పుడెప్పుడు ప్రభుత్వం నగదు సాయం ఇస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకటన చేశారు. శుక్రవారం (సెప్టెంబర్ 13న) జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్‌లో మాట్లాడిన మంత్రి తుమ్మల.. రైతు భరోసా డబ్బులు విడుదలపై కీలక ప్రకటన చేశారు. రైతు భరోసా డబ్బులు.. ఈసారి పంట వేసి సాగు చేస్తున్న వారికే ఇస్తామని తుమ్మల స్పష్టం చేశారు. కొండలు, గుట్టలకు ఎట్టి పరిస్థితిలో ఇవ్వబోమని క్లారిటీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా మంది అనర్హులకు కూడా రైతుబంధు సాయం అందించి.. పథకాన్ని నీరుగార్చిందని తుమ్మల విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి తప్పులు చేయబోదని.. రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్టు పేర్కొన్నారు. పంట వేసి.. సాగు చేస్తున్న రైతుల అకౌంట్లలోని మాత్రమే రైతు భరోసా సాయం డబ్బులు పడతాయని చెప్పుకొచ్చారు. మరోవైపు.. రుణమాఫీపై కూడా మంత్రి తుమ్మల ఆసక్తికర కామెంట్లు చేశారు. ఇప్పటికీ రుణమాఫీ కాని రైతులకు సెప్టెంబర్ చివరిలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని.. 2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు.. ఎక్కువగా ఉన్న మొత్తాన్ని బ్యాంకు చెల్లించాలని మంత్రి కోరారు. ఆ తర్వాత.. మిగిలిన 2 లక్షలను తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనుందని మంత్రి తుమ్మల వివరించారు.

## ఎట్టకేలకు బెయిల్..





నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 156 రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. తీహార్ జైలు వెలుపల వచ్చిన సీఎంకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. తీహార్ జైలు వెలుపల పార్టీ పెద్ద నాయకులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమె కుమార్తె కూడా ఉన్నారు. కేజ్రీవాల్‌కు స్వాగతం పలికేందుకు పంజాబ్ సీఎం మాన్ కూడా తరలివచ్చారు. తీహార్ నుంచి సీఎం కేజ్రీవాల్ రోడ్ షో చేస్తూ ఆయన ఇంటికి వెళ్లారు. 10 లక్షల బాండ్‌పై శుక్రవారం(సెప్టెంబర్ 13) ఉదయం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈడీ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ లభించింది. ఎక్సైజ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21న ఈడీ, జూన్ 26న సీబీఐ అరెస్ట్ చేసింది.

## మోదీ వారందరికీ పెద్ద కొడుకయ్యారు..



నమస్తే హైదరాబాద్ దేశంలో ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దేశంలో 70 ఏళ్లు పైబడిన వారందరినీ ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి తీసుకొస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు నిండిన వారంతా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వంత తీసుకున్న ఈ తాజా నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయంతో 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఆయన పెద్ద కొడుకుగా మారారని తెలిపారు. ఈ పథకంలో భాగంగా వచ్చే రెండేళ్లలో (2024-25, 2025-26) కేంద్ర ప్రభుత్వం రూ. 3437 కోట్లు ఖర్చు చేయనుందని చెప్పుకొచ్చారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 70 ఏళ్లు 2లో

## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులపై హరీశ్‌రావు ఆగ్రహం..



నమస్తే హైదరాబాద్ బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల హరీశ్‌రావు (ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలన్నారు. కాగా, హరీశ్ రావును పోలీసులు హౌస్ 2లో

# మోదీ వారందరికీ పెద్ద కొడుకయ్యారు..

నిండిన 6 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని, కేవలం పేద వారికి మాత్రమే కాకుండా మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో ఉన్న వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయనున్నామని చెప్పుకొచ్చారు. ఇక కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో తెలంగాణలో 10 లక్షల మంది వృద్ధులకు లబ్ధి చేకూరనుందని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త పథకంలో భాగంగా %ూదీ ్రావీజీూ% కింద 70 ఏళ్లు పైబడిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేకంగా రూపొందించిన కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇక వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం.. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 90 శాతం తగ్గింపు ధరతో నిత్యవసర వస్తువులు, ఉచితంగా 5 కిలోల ఆహార ధాన్యాలను అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే దేశంలో పేదల ప్రజలకు వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం 2018 సెప్టెంబర్‌లో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో చేరిన వారికి ఆయుష్మాన్ కార్డును అందిస్తారు. రూ. 5 లక్షల వరకు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా 2011 సోషియో ఎకనామిక్ క్యాస్ట్ (%ూజుజజ%) ప్రకారం అర్హులైన పేదలకు ఈ పథకం వర్తింపజేశారు. అయితే తాజాగా 70 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఈ పథకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహాయం.

కాజిపేట్ సెప్టెంబర్ 13 ( నమస్తే హైదరాబాద్ ) భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం అన్నారు, కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బస్కే కనకయ్య ఇటీవల ప్రమాదవశాత్తు పని చేస్తూ కింద పడి గాయాలపాలై చికిత్స పొందుతుండగా శుక్రవారం ఆయనను బి.ఎన్.ఆర్ కేస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పుచెప్పూ టెండర్లు రద్దు చేయాలి, కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరిట కార్మిక నిధులు దోపిడి గురవుతున్నాయని అట్టి పథకాన్ని తొలగించాలని, సంక్షేమ పథకాల అమలులో అవినీతి జరుగుతుందన్నారు, పథకాలు కార్మికుడికి అందడం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,



గత ప్రభుత్వం కార్మికుల శ్రమ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేసిందని, కార్మికుల పథకాలపై జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అండగా నిలవాలన్నారు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇన్సూరెన్స్ లు అప్పుజెప్ప వద్దని కోరారు, ఈ కార్యక్రమంలో మారబోయిన రాములు, బస్కే భద్రయ్య, రాజేందర్, పోశయ్య, నాగరాజు, రాజయ్య, రాజు కార్మికులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులపై హరీశ్‌రావు ఆగ్రహం..

అరెస్టు చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఇంటి ముందు బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆయనను కలిసేందుకు వచ్చే ప్రజలను కూడా అడ్డుకుంటున్నారు. హరీశ్‌రావును కలవడానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను అడ్డుకున్నారు. ఆయనను కలిసేందుకు వీల్లేదంటూ బయటే నిలిపివేశారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తమ ఎమ్మెల్యేను కలిసేందుకు మీ అనుమతి కావాలా, మీకు అభ్యంతరం ఎందుకు అంటూ నిలదీశారు.

# అక్రమ కనక్షన్ల ద్వారా విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు



నాగారం, నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 13) అక్రమ కనక్షన్ల ద్వారా విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ ఏఈ మహేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట డివిజన్ విజిలెన్స్ టీం ఆధ్వర్యంలో ఏడీఈ లు ఏఈ లు సబ్ ఇంజనీర్లు 25 మంది తో 13 బృందాలుగా ఏర్పడి నాగారం మండల కేంద్రంలో 650 కనెక్షన్ లను తనిఖీ చేయగా 54 కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. వ్యాపార నిమిత్తం విద్యుత్ వినియోగించుకునే వాళ్ళు సకాలంలో బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్లు అసిస్టెంట్ లైన్మెన్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహరిక కాలనీ సి సెక్టార్ అశోషియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి ఏడవ రోజు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ దొంతిరిహరిశంకర్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం మహిళలు అందరిని శాలువతో సన్మానించారు. ఈ పూజ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కార్యదర్శి విజయ్ కుమార్,ఉత్సవ కమిటీ చైర్మన్ రామాంజనేయ రెడ్డి,కార్యవర్గ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# వెట్టి జీవుల తిరుగుబాటు మట్టి మనుషుల విప్లవం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12: తెలంగాణ సాయుధ పోరాటం మహోన్నతమైనదని అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకులు దాయం రాజిరెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న శౌర్య యాత్ర శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చేరుకుంది. ముందుగా గ్రామంలోని సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు జరిగిన పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చేసిన ప్రతిఘటన అని చెప్పొచ్చన్నారు. బానిసత్వానికి బలైపోయిన వెట్టిజీవుల తిరుగుబాటుకు ప్రతీక అన్నారు. జనం నడిపిన విప్లవమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని గుర్తు చేశారు. నైజాం నవాబు పక్కన చేరిన భూస్వామ్యపు పునాదులను పెక్కిల్లించింది ఈ రైతాంగ పోరాటం అని అన్నారు. నిజాం ప్రభుత్వంతో పాటు పల్లెల్లో భూస్వాముల అరాచకలకు వ్యతిరేకంగా ప్రజలు వీరోచితంగా పోరాటం నడిపించారనీ నాటి యోధుల జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే ఈ ప్రాంతంలో లక్షల ఎకరాల భూములను పేదవారికి పంచినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు




తెలంగాణ సాయుధ రైతంగ పోరాటను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వేంకటేశ్వర్లు,దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి,మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ముత్యాల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి, గడ్డం కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గుగులోతు రాజారాం సిపిఐ మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య పాల్వాయి సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామస్వామి రాజారాం, తెలంగాణ ఉద్యమ కారులు ఎనగందుల మల్లేష్ నేత, కోట రామస్వామి,ప్రజానాట్యమండలి కళాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ,పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మేయర్ అమర్ సింగ్..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హెచ్ఎండిఏ నిధులతో చేపట్టిన పీర్జాదిగూడ,పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులను మేయర్ అమర్ సింగ్, హెచ్ఎండిఏ అధికారులుతో కలిసి పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పీర్జాదిగూడ రోడ్డు విస్తీర్ణ పనులను వేగవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడిగే కృష్ణ,యసారం మహేశ్,తావిటి ప్రశాంత్, జగన్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి జాతీయస్థాయి గోల్డ్ మెడల్ గెలుచుకున్న తాళ్ల పద్మావతి కాలేజ్ విద్యార్థి




కాజిపేట్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్) తాళ్ల పద్మవతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థి మరియు ఎన్ సి సి క్యాడెట్ జాతీయ స్థాయి 1వ బహుమతిని గెలుచుకున్నారు తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సోమిడి, కాజీపేట విద్యార్థి ఎం డి అఫ్రోజ్ మ్యాప్ రీడింగ్ ఈవెంట్‌లో 1వ స్థానం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకున్నారు. ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ 2024 న్యూ ఢిల్లీలోని డీజి ఎన్సిసిసి పరేడ్ గ్రౌండ్‌లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్ తరపున ఆయన పాల్గొన్నారు. ఈ శిబిరం 02-09-2024 నుండి 12-9-2024 వరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఛైర్మన్ తాళ్ల మల్లేశం కళాశాలకు చెందిన ఎన్‌సిసి 1(టి) బెటాలియన్ మొత్తం బృందాన్ని మరియు ముఖ్యంగా ఎండీ అఫ్రోజ్ తన అద్భుతమైన కృషిని మరియు అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు అభినందించారు. డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల మల్లేశం- చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు, డాక్టర్ విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి మరియు ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు ఈ విజయం కోసం ఎండీ అఫ్రోజ్ మరియు అతని తల్లిదండ్రులు మరియు మొత్తం టిపిసిఈ బృందాన్ని అభినందించారు.

## తుంగతుర్తి నూతన తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన పి. దయానందం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 : తుంగతుర్తి మండల నూతన తహసీల్దార్‌గా పి.దయానందం గురువారం బాధ్యతలను చేపట్టారు. బదిలీల్లో భాగంగా జనగాం జిల్లాలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ రమణారెడ్డి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం, ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల



బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆఫీసు సిబ్బంది నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## హమారా హిందుస్థాన్ గణపతి ఉత్సవాల దగ్గర అన్నప్రసాదం



కాజీపేట్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్ )కాజీపేట్ పట్టణంలోని బాబుజి నగర్ లోని

హమారా హిందుస్థాన్ గణపతి ఉత్సవాలు సందర్భంగా మహా అన్న ప్రసాదం పెట్టడం జరిగింది ఈ యొక్క అన్నప్రసాదన కార్యక్రమాన్ని దుప్పటి పురుషోత్తం కళ కుటుంబ సభ్యులుపెట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం మాట్లాడుతూ హమారా హిందుస్థాన్ వినాయక మండలి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో వైభవంగా 14 సంవత్సరాల నుండి ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని అలాగే యువత ఈ దైవ బక్తి మార్గంలో నడవాలని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామలింగం గబ్బెట శ్రీనివాస్ కోంద్ర శంకర్ యాదగిరి సంపత్ వినయ్ అరవింద్ శివ మారియో మనోజ్ రంజిత వెంకటేష్ కిరణ్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురమ్మల అనుగ్రహంతో పులకించిన మహిళలు

కాజీపేట సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జరుపబడుతున్న నవరాతోత్సవకళ్యాణోత్సవ వేడుకలలో భాగంగా. ఈ రోజున దేవాలయంలో మహిళలంతా సామూహికంగా పాల్గొని కుంకుమార్చన పూజలను నిర్వహించారు. మహిళలంతా ఒకరికొకరు గౌరమ్మలు ఇచ్చి పు చ్చుకొని, పసుపు కుంకుమలతో వస్త్రములను వాయినముగా పంచుకొని వేడుకలు నిర్వహించుకొన్నారు. మూడు రోజులపాటుగా కొనసాగుతున్న జ్యేష్టాదేవి పూజలో భాగంగా ఈరోజు కుంకుమార్చన తో జ్యేష్టాదేవి పూజను పూర్తి చేశారు. బ్రహ్మశ్రీ కులకర్ని మహేశ్వర శర్మ,జ్యోషి మల్లికార్జునశర్మ, గ జవాడ అనంతశర్మ, అయినవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో జ్యేష్టా దేవికి ఉద్వాసన పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష కుంకుమార్చనను చేశారు. ఈ సందర్భంగా మహిళలు చక్కటి మంగళహారతులను గానం చేసి. భక్తులను పులికింపచేశారు. పగలు పూజా కార్యక్రమాల ఇన్చార్జి తుమ్మ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా జ్యోషీ మల్లికార్జున శర్మ భక్తులనుదేశించి మాట్లాడుతూ.. దేవాలయంలో ప్రతి సంవత్సరం ముగ్గురమ్మలను కలిపి కుంకుమపూజ చేసే అవకాశం ఈ క్షేత్రంలోనే వస్తుందని. ఈ సంవత్సరం కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించడం ఆనందంగా ఉందని



తెలియజేశారు. అయినవోలు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ.. అష్ట దరిద్రాన్ని తొలగించే జ్యేష్టా దేవి పూజ చేయడం ఇక్కడ ఆచరణగా వస్తుందని, చాలామంది భక్తులు లక్ష్మీదేవి అనుగ్రహం కోసం ఇక్కడ పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ముందుగా చండీ హెూమం నిర్వహించుకొని జ్యేష్టా దేవి అమ్మవారి ఉద్వాసన చేసుకుని ఎంతోమంది మహిళలు ఈ విధంగా కుంకుమార్చనలు చేసుకోవడం ఎంతో విశేషమని అమ్మవారి అనుగ్రహంతో సంపూర్ణమైనటువంటి దారిద్రం పోతుందని భక్తులకు అమ్మవారి అనుగ్రహం ఇదే విధంగా భక్తితో చేసినట్లయితే తప్పకుండా ఆ ముగ్గురమ్మల యొక్క అనుగ్రహముతో సిరిసంపదలు కలుగుతాయని వివరించారు. నాలుగు గంటలకు మహాలింగా అర్చన కార్యక్రమాన్ని జరిపారు. పూజల అనంతరం భక్తులు అన్నపూర్ణ భవన్లో అన్నదానంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పై కేసు నమోదు చేయాలి

-బిఆర్ఎస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి చింత రవి




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడుతూ. బి ఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేయడం మంచి పద్ధతి కాదని మండల ప్రధాన కార్యదర్శి చింత రవి హెచ్చరించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ నాయకులపై ఒక్క దాడి కూడా చేయలేదని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. బి ఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి భయాందోళనలకు గురి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని గుర్తుపెట్టుకోవాలని . అలాంటి ఉద్యమ పార్టీ ఎమ్మెల్యే పై గుండాయిజం చేస్తే సహించలేదని అన్నారు. అరికెపుడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో మీడియా సాక్షిగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకు వారి ఇంటి పై. కాంగ్రెస్ పార్టీ గూండాలు అరికెపూడి గాంధీ అనుచరులు చేసిన దాడికి నిరసనగా తెలియజేస్తే క్రమంలో అధికార బలంతో పోలీసులు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం సాధించినందుకు బిఆర్ఎస్ పార్టీకి అక్రమ కేసులు అయినా ఎదుర్కొని ఈ రాష్ట్రాన్ని సాధించినామని కొనియాడారు. ఈ కార్యక్రమంలోని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండిపల్లి యాకయ్య, తీగల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బానోత్ గేమ్, ఆనంద్, బసవ రమేష్, షీలా తిరుమలేష్, లకవత్ బాలాజీ, రుద్రోజు వీరాచారి, వాక్కుడు దేవా నాయక్, యాకూబ్ పాషా, కారు పోతుల ప్రశాంత్, గాదరి శ్రీకాంత్, చింత నరేందర్, శేఖర్ ,ప్రవీణ్ ,జలగం నరేష్, ఈ కార్యక్రమంలో, తదితరులు, పాల్గొన్నారు ,

## అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది





ఉప్పల్ (నమస్తే హైదరాబాద్): అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ మునిసిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డీసీ ఆంజనేయులు , చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రమంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అన్నదానం నిర్వహించిన రజనీకాంత్ రెడ్డి, సంధ్య దంపతులు..



మేడిపల్లి ,సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధ నగర్ రోడ్ నెంబర్ వన్ చౌరస్తాలో శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నాడు రజనీకాంత్ రెడ్డి .సంధ్య దంపతులు, వెంకట్ రెడ్డి చిత్రలేఖ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో, శ్రీ గణేష్ ఉత్సవ సమితి కమిటీ మెంబర్లు, సాయినాథ్, ప్రవీణ్, సంతోష్, సందీప్, సుమన్, భార్గవ్, శ్రావణ్, శివ, నరేష్, శ్రీధర్, శేఖర్, రఘు, అంజిరెడ్డి, కిరణ్, మధు, పాల్గొన్నారు.

## కార్యదర్శి మద్దెల క్రాంతి కుమార్ ను సన్మానించిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని చౌడూర్ గ్రామంలోని శుక్రవారం నూతన గా బాధ్యతలు చేపట్టిన గ్రామ కార్యదర్శి మద్దెల క్రాంతికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు ఈ కార్యక్రమంలో, గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతోజు రమణాచారి, సీనియర్ నాయకులు ఇనుముల.యాదగిరి, అనంతోజు రాజయ్య,ఇనుముల.కుమారస్వామి,కంచర్ల.సంపత్, ఇనుముల నర్సయ్య, ఇనుముల.బిక్షపతి, బాష్పాక. మల్లేష్, మేకల నరసింహులు,ఇనుముల.ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# భీమయ్య సగర సేవలు మరువలేనివి

## జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో భీమయ్య సగర సంస్మరణ సభ
## భీమయ్య సగర సేవలను కొనియాడిన సగర సంఘం రాష్ట్ర నాయకత్వం

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) సగర జాతికి కీర్తిశేషులు:గిన్నె భీమయ్య సగర చేసిన సేవలు మరువలేనివని సగర సంగం రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్వర నగర్ కాలనీలో ఉన్న సగర సంఘం కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన గిన్నె భీమయ్య సగర సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో హాజరైన సగర సంఘం రాష్ట్ర నాయకులు, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం నాయకులు పాల్గొని భీమయ్య సగర గురించి స్మరించుకున్నారు. మూడు దశాబ్దాలుగా సగర కులానికి అనేక హోదాలలో సేవలందించిన గిన్నె భీమయ్యసగర లేని లోటు సగరులకు తీరనిది అని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన గిన్నె





భీమయ్యసగర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోశాధికారిగా శ్రీశైల అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో సగరు ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణానికి సంకల్పించి వ్యవస్థాపక అధ్యక్షులుగా చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గిన్నె భీమయ్య సగర సగర కులానికి చేసిన సేవలు నేడు సగరకుల నాయకులకు ఆదర్శమని కొనియాడారు. భీమయ్య సగర ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సగర కులాన్ని సంఘటిత పరిచి ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోయే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. గొప్ప వ్యక్తిత్వంతో పాటు సంఘ సేవలో ముందున్న భీమయ్య సగర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమయ్య సగర కుటుంబ సభ్యులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర సగర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, గౌరవ సలహాదారులు రామ్ సగర, రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు బంగారు నరసింహ సగర, జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మందాడి ఉదయ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు కొండయ్య సగర, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర జగద్గిరిగుట్ట ప్రాంతీయ సగర సంగం మరియు మహిళా సంఘం యువజన సంఘం సర్వ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కేసీఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉంది : అరికెపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) ఆంధ్రా, తెలంగాణ అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన ఈరోజు మధ్యాహ్నం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన ఇంటికి వచ్చి జెండా ఎగురవేస్తానని కౌశిక్ రెడ్డి చెప్పారని, కానీ ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చే వ్యక్తితో తాను కలిస్తే తాను కూడా కౌశిక్ రెడ్డి లాంటి వాడినని సమాజం భావిస్తుందన్నారు. అయినప్పటికీ తాను కౌశిక్ రెడ్డిని తన ఇంటికి ఆహ్వానించానని... కానీ ఆయన రాలేదన్నారు. తానే అతని ఇంటికి వెళితే దాడి చేశారని ఆరోపించారు.

తనను వదిలిపెట్టేది లేదని కౌశిక్ రెడ్డి అంటున్నారని, కానీ నీ అయ్య జాగీరా... ఈ తెలంగాణ నీ బాబు సంపాదించిందా? అని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి నిక్కర్ వేసుకోని రోజుల్లో తాను హైదరాబాద్ వచ్చానన్నారు. ఒక జూనియర్ ఎమ్మెల్యే తనలాంటి సీనియర్ ఎమ్మెల్యేపై ఇష్టారీతిన మాట్లాడటం సరికాదన్నారు. నాతో మాట్లాడేందుకు బీఆర్ఎస్‌లో నాయకులే లేరా? అని ప్రశ్నించారు. నాతో మాట్లాడేందుకు కౌశిక్ రెడ్డికి పదవి ఇచ్చిందా? అని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి రౌడీయిజం దేనికో చెప్పాలన్నారు.

కౌశిక్ రెడ్డి తన తీరును మార్చుకొని... క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. ఆంధ్రా, తెలంగాణ అనకుండా... నోరు మూసుకొని... రాష్ట్రం ఎదగడానికి సహకరించాలని కోరారు. చీరలు, గాజులు అంటూ మాట్లాడటం కాదని, తల్లి వద్ద కూర్చొని చరిత్ర వినాలని సూచించారు. ఇష్టారీతిన మాట్లాడవద్దని ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నానన్నారు.


ఆంధ్రా, తెలంగాణ కుటుంబ సభ్యులు

తనది అక్రమ సంపాదన అని కౌశిక్ రెడ్డి అంటున్నారని, ఎక్కడో నిరూపించాలన్నారు. ఆయన రమ్మన్న చోటికి వెళతానని చెప్పారు. ఆంధ్రా, తెలంగాణ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నీ నోరు మూయిస్తా అని హెచ్చరించారు. తన వెనుక ఎవరూ లేరని... ఎవరూ తనకు మాటలు నేర్పించలేదని కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. తాను తన నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నానన్నారు.

కౌశిక్ రెడ్డి అందుకే గెలిచారు!

ఈటల రాజేందర్ హుజూరాబాద్‌తో పాటు గజ్వేల్‌లోనూ పోటీ చేశారని, ఆయన రెండుచోట్ల పోటీ చేసినందువల్ల హుజూరాబాద్‌పై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోవడంతో కౌశిక్ రెడ్డి గెలిచారన్నారు. అయినప్పటికీ గెలుపు గెలుపే అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి నోటి దురద వల్ల తాను ఈరోజు బయటకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తావా? అని కౌశిక్ రెడ్డిపై ధ్వజమెత్తారు.

# టిఎక్స్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్ర చికిత్స విజయవంతం



ఉప్పల్ సెప్టెంబర్ 13 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, టిఎక్స్ ఆసుపత్రిలో 26 ఏళ్ల యువకుడు పై అరుదైన మరియు క్లిష్టమైన మెదడు శ్రేష్ఠ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వివరాల్లోకెళ్తే 26 ఏళ్ల యువకుడు రోజుకు ఐదు నుంచి పది సార్లు వచ్చే నిరంతరన ఫోకల్ సీసర్స్ (మూర్ఛ వ్యాధి) తో బాధపడుతూ ఉండేవారు, రోగికి ప్రసంగ ప్రాంతానికి సమీపంలో ఉన్న మెదడులో ట్యూమర్ ఉండటం గుర్తించారు, ఇది శస్త్రచికిత్స సమయంలో దెబ్బతింటే శాశ్వత ప్రసంగ లోపం వచ్చే ప్రమాదం ఉంది.న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల నేతృత్వంలోని వైద్య బృందం అప్రమత్తంగా 'అవేక్ క్రానియోటమీ' అనే ప్రత్యేక శస్త్రచికిత్సను ఎంచుకుంది. ఈ విధానం ముఖ్యంగా ప్రసంగ మరియు మోటార్ నియంత్రణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ట్యూమర్లను తొలగించేందుకు ఉపయోగిస్తారు. 'అవేక్ క్రానియోటమీ'లో రోగి శస్త్రచికిత్స జరుగుతున్నప్పుడు పూర్తిగా మెలుకవలో ఉంటారు, తద్వారా ప్రసంగం మరియు మోటార్ క్రియలను పరిశీలిస్తూ, పరీక్షలు చేస్తూ, శస్త్రచికిత్స కొనసాగించారు.డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, మిస్టర్ రవీంద్ర రెడ్డి ల మేనేజ్మెంట్ బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది.న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల మరియు టిఎక్స్ గ్రూప్ ఆసుపత్రుల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ వోడ్నాల మాట్లాడుతూ ట్యూమర్ పూర్తిగా తొలగించబడింది, రోగి ప్రసంగం లేదా మోటార్ విధులు ఏవీ దెబ్బతినలేదు. శస్త్రచికిత్స తర్వాత మూడు వారాల పాటు రోగికి ఎలాంటి సీజర్స్ రాలేదు, అలాగే అతను పూర్తిగా కోలుకున్నారు.ఈ అవేక్ క్రానియోటమీ టిఎక్స్ ఆసుపత్రుల లోని అధునాతన వైద్య శక్తులను చాటిచెప్పింది. ప్రమాదకర న్యూరాలజికల్ కేసులను నిర్వహించడంలో మా బృందం రోగుల భద్రత మరియు మంచి ఫలితాల కోసం కట్టుబడి ఉంది. ఇది మా ఆసుపత్రి కొత్త ప్రామాణికాలను సృష్టిస్తోంది," అని శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు.

# సీతారామ్ ఏచూరి మరణం తీరని లోటు : శేరిలింగంపల్లి జోన్ సెక్రెటరీ సి.శోభన్

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) సిపిఐ( ఎం) శేరిలింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) శేరిలింగంపల్లి జోన్ సెక్రెటరీ సి.శోభన్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తమను తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు.. ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి వరకుప్రజల తరుపున నిలబడి ఉద్యమాలు చేశాడని అన్నారు.ఎన్ని కష్టాలు వచ్చినా ఎర్రజెండాను వీడకుండా చివరి కంటూ నిలబడిన గొప్ప త్యాగమూర్తి అని అన్నారు.. పార్లమెంట్ లో ప్రజా సమస్యలు లేవనెత్తి ప్రజావాణి వినిపించిన మహా నేత అని కొనియాడారు. కమ్యూనిస్టులే కాకుండా మిగిలిన పార్టీల నాయకులు కూడా సైద్ధాంతిక విభేదాలు ఉన్నా కూడా కామ్రేడ్ సీతారామ్ ఏచూరి గారితో సత్సంబంధాలు కొనసాగించారని తెలిపారు . సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేయడం కోసం తన జీవితమంతా పోరాడారని అన్నారు .ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో

## సిపిఐ( ఎం) శేరిలింగంపల్లి జోన్ ఘన నివాళులు




సిపిఐ (ఎం) జోన్ కమిటీ సభ్యులు వి, మాణిక్య%శీ%, కె కృష్ణ, మధుసూదన్ రావు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు పి,అమృత్ గౌడ్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, ప్రణయ్, ప్రజా సంఘాల నాయకులు గరికపాటి రవి, సంతోష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కూర్ణాల రవి



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కుర్ణాల రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొనియాడారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోని. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి పాండు కృష్ణ యాదవ్, దావేరా అనిల్ కుమార్, ములుగురి రమేష్, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, కోలుకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్, కాటూరి నరసింహా , దౌపాటి రవి, దావేరానారాయణ, తదితరులు, కార్యక్రమంలో, పాల్గొన్నారు,

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..